రంజాన్ వేళలు | ఇఫ్తార్ (శుక్ర) సా.6.20 | సహరి (శని) ఉ.4.56

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శుక్రవారం 7 మార్చి 2025 | 5



అప్పుడే.. భగభగ

మండిపడుతున్న భానుడు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): భానుడు మండిపడుతున్నాడు..భగభగలాడిపోతున్నాడు.. జనం తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు.. 10 గంటలు దాటిన తరువాత బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ గురువారం ఉష్ణోగ్రతల వివరాలు వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో గురువారం 40.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది.చింతూరులో 38.5 నమోదైంది. శుక్రవారం 38.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. దేవీపట్నంలో 42.5 డిగ్రీలు నమోదు కాగా శుక్రవారం 39.0 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. గంగవరంలో 41.3 డిగ్రీలు నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. రంపచోడవరంలో 41.9 డిగ్రీలు నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో గురువారం 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గోకవరంలో 40.0 గోపాలపురంలో 40.0 , కడియంలో 37.0,.కోరుకొండలో 40.0, కొవ్వూరులో 39.3, నల్లజర్లలో 39.1 , నిడదవోలులో 39.8, పెరవలిలో 38.3, రాజమహేంద్రవరంలో 39, రూరల్‌లో 38.9, రాజానగరంలో 37.8, రంగంపేటలో 37.2, సీతానగరంలో 40.8, తాళ్ళపూడిలో 40.3, ఉండ్రాజవరంలో 38.9 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గనున్నది. కాకినాడ జిల్లా జగ్గంపేటలో 38.0 డిగ్రీలు, కాజులూరులో 37.3, కోటనందూరులో 38.2 , పెద్దాపురంలో 37.8, పిఠాపురంలో 36.7 , సామర్లకోటలో 37.5, తునిలో 38.2, కోనసీమ జిల్లా ఆలమూరులో 37.8 డిగ్రీలు, అంబాజీపేటలో 37.6, ఆత్రేయపురంలో 38.3, కొత్తపేటలో 37.5, పి గన్నవరంలో 37.4, రావులపాలెంలో 37.8డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైంది. శుక్రవారం ఒకటి నుంచి రెండు డిగ్రీల తగ్గే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పష్టం చేసింది.

విషాద..జర్నీ!

మృత్యు శకటం 7

అతి వేగం ప్రమాదం.. అయినా ప్రైవేట్ ట్రావెల్ బస్ డ్రైవర్లు ఎక్కడా తగ్గరు.. వేగంగా దూసుకుపోతారు.. ఏలూరులోని చొదిమెళ్ల దగ్గర గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదమే అందుకు ఉదాహరణ.. రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి కాకినాడకు 34 మంది ప్రయాణికులతో బయలుదేరింది.. డ్రైవర్ వేగంగా వస్తున్నాడు.. రోడ్డు మధ్యలో లారీ రూపంలో మృత్యుశకటం ఆగిపోయింది.. అయినా ప్రైవేట్ బస్ డ్రైవర్ అంచనా వేయలేక పోయాడు.. వెనుక నుంచి వేగంగా ఢీకొట్టాడు.. అతివేగం.. నిర్లక్ష్యం డ్రైవర్ సహా ముగ్గురి ప్రాణాలు తీసింది.. వీరిలో కాకినాడ జిల్లాకు చెందిన వారే ముగ్గురు ఉండడం తీవ్ర విషాదంలో నింపింది.



ప్రమాదంలో నుజునుజ్జయిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు



తప్పదు మా గురి!

ఎక్కడైనా.. ఎప్పుడైనా తప్పదు మా గురి అంటున్నారు మహిళా అధికారిణులు.. మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో గురువారం క్రీడా పోటీలు ప్రారంభించారు.. కాకినాడలో ఒక మహిళా ఉద్యోగి జావలిన్‌త్రోతో లక్ష్యంపై పెట్టిన గురి చూస్తే షాకవాల్సిందే మరి..

- 6లో

స్వగృహమస్తు!



పేదింటికి ప్రభుత్వం చేయూత

- సొంతింటి కోసం దరఖాస్తులు
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో వెల్లువ
- ఇప్పటి వరకు 23,359 దరఖాస్తులు
- 95 శాతం సొంతస్థలం ఉన్నవారే
- సచివాలయాల ద్వారా స్వీకరణ
- ఈ నెలాఖరు వరకు ఛాన్స్
- తహశీల్దార్ల ద్వారా పొజిషన్ సర్టిఫికెట్
- ఈ నెల 10 నుంచి వడపోత
- లబ్ధిదారుకు రూ.2.50 లక్షలు
- గతంలో ఇళ్లు పొందితే ఏరివేత
- సొంత స్థలం లేనివారికి స్థలం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

పేదింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. వీరి సొంతింటి కలను తీర్చేందుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పేదలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 23,359మంది దరఖాస్తులు గృహనిర్మాణశాఖకు చేరాయి. గడువు ముగియనున్న ఈ నెలాఖరునాటికి మరో పది వేల వరకు వినతులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 18వేలు, తూర్పుగోదావరి జిల్లాలో 10,559, కోనసీమ జిల్లాలో 4,800 వరకు దరఖాస్తులు వచ్చాయి. వీటిని ఈ నెల 10వతేదీ నుంచి వడపోత పోయడానికి గృహనిర్మాణశాఖ కసరత్తు ప్రారంభించింది. గతంలో ప్రభుత్వం నుంచి ఇళ్ల లబ్ధిదారులుగా ఉన్నట్టు తేలితే అర్హుల జాబితా నుంచి తప్పించనున్నారు. వచ్చిన మొత్తం దరఖాస్తుల్లో 95శాతం మందికి పైగా సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారే. ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలాలు ఉన్నట్టు నిర్ధారించేలా ఆయా మండలాల తహశీల్దార్ల నుంచి గృహనిర్మాణశాఖ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు సేకరిస్తున్నారు. మరోపక్క లబ్ధిదారులుగా ఎంపికైన వారి సొంతింటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది.

నాడు పేదల పేరు..దోపిడీ జోరు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పేదలను నిలువునా ముంచేసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది. వీరందరికి 7,610 ఎకరాలు అవసరమవుతాయని నిర్ధారించారు. ఇందులో రెండు వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలిన 5,610 ఎకరాల ప్రైవేటు భూములను రూ.2,200 కోట్లకుపైగా వెచ్చించి కొనుగోలు చేసింది. ఈ క్రమంలో పేదల ఇళ్లస్థలాలకు అనువైన ప్రాంతాలు కాకుండా కేవలం స్థానిక అధికార పార్టీ నాయకులకు ఆర్థికంగా కలిసి వచ్చే ప్రాంతాలను గుర్తించి వాటిని అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో అధికారులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,540 వరకు లేఅవుట్లు వేశారు. ఇందులో వెయ్యికిపైగా లేఅవుట్ల వరకు వర్షాలకు నిండా మునిగిపోయేవే. 150 ఎకరాల కరప సెంట్రల్ లేఅవుట్ దగ్గర నుంచి, జగన్ ప్రారంభించిన కొమరగిరి లేఅవుట్, రాజమహేంద్రవరానికి సమీపంలోని ఆవ భూములు ఇలా చాలా వరకూ పనికిరాని లేఅవుట్లు వేశారు. వీటిలోనే లబ్ధిదారులు ఇళ్ల కట్టుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది.అయినా ఆ లేఅవుట్లలో స్థలాలు మాకొద్దంటూ పేదలు భీష్మించడంతో లక్షలాది స్థలాలు ఖాళీగా ఉండిపోయాయి. ఇన్ని చేదు అనుభవాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చే విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు కదులుతోంది. దానిలో భాగంగా సొంతిళ్లు కట్టుకోవాలనుకునే లబ్ధిదారులకు ఆర్థికంగా సాయం అందించేందుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తుంది.తొలుత సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపింది. సొంత స్థలం లేనివారికి స్థలం సేకరించి ఇవ్వడానికి కసరత్తు చేస్తోంది.

ఇప్పుడు ఎక్కువ మంది వారే..

కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా సచివాలయాల ద్వారా అధికారులు సొంతింటికోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు చివరలో ప్రారంభించిన ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 23,359 మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 18వేల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 1,700 మంది వివిధ మునిసిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 10,559 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా నల్లజర్ల మండలంలో 2,396 మంది,గోపాలపురం 1,143, రాజానగరం మండలంలో 1,060 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 4,800 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెలాఖరు వరకు ఛాన్స్ ఉండడంతో మరో పది వేల వరకు దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో 95 శాతం మంది సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారే.ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలం ఉన్నట్టు ఆయా మండలాల తహశీల్దార్లతో పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్‌ను అధికారులు తీసుకుంటున్నారు.ఇప్పటికే సగం దరఖాస్తులకు సంబంధించి ప్రక్రియ ముగిసింది.

10 నుంచి యాప్‌లో వివరాలు..

ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన యాప్‌లో ఈనెల 10 నుంచి అధికారులు వివరాలు నమోదు చేయనున్నారు. గతంలో వీరు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వం నుంచి స్థలం లేదా ఇళ్లు పొంది ఉన్నారా?లేదా?అనేది గుర్తించనున్నారు. ఒకవేళ పాత లబ్ధిదారుడైతే అర్హుల జాబితా నుంచి తొలగించనున్నారు.మరో పక్క అర్హుల జాబితాకు సంబంధించి వడపోత పూర్తయితే వాటిని కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ వెబ్‌సైట్, పట్టణం, గ్రామీణ ప్రాంతం విభాగంలో అప్‌లోడ్ చేయనున్నారు. లబ్ధిదారుడు పథకానికి అర్హత సాధిస్తే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది. ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు. ఈ నేపథ్యంలో ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సొంతింటి స్థలం లేని పేదల దరఖాస్తులను సైతం అధికారులు పరిశీలిస్తున్నారు. వచ్చిన దరఖాస్తులను బట్టి ఎంత భూమి సేకరించాల్సి ఉంటుందనే దానిపై అంచనాకు వచ్చి స్థల సేకరణపై దృష్టిసారించనున్నారు.

సన్నరకాలను ప్రోత్సహించాలి

- పీడీఎస్ బియ్యం అక్రమాల అడ్డుకట్టకు ఇదే పరిష్కారం
- అసెంబ్లీ సమావేశాల్లో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల



అసెంబ్లీలో మాట్లాడుతున్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్‌బియ్యం అక్రమాలకు అడ్డుకట్టపడాలంటే పేదలకు సన్న బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరావు సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశ ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం ఆయన మాట్లాడారు. రేషన్‌బియ్యం పక్కదారి పడుతున్న నేపథ్యంలో గోదావరి జిల్లాలతోపాటు కృష్ణాజిల్లాలో రైతులు సన్నరకాలు పండించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర, బోనస్ కూడా ఇవ్వాలని ఆయన వ్యవసాయ మంత్రిని కోరారు. రేషన్‌బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సన్నబియ్యం పంపిణీ ఒక్కటే మార్గమని, రైస్‌మిల్లర్‌గా తన అనుభవంతో చెబుతున్నానని తెలియజేశారు. వేగుళ్ల సూచన బాగుందని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కితాబునిచ్చారు. రైతులకు సకాలంలో ధాన్యం నగదు అందించిన సీఎం చంద్రబాబు, సివిల్ సప్లయి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వేగుళ్ల ధన్యవాదాలు తెలిపారు.

గీత కులాలకు లాటరీ ద్వారా.. 13 మద్యం షాపుల కేటాయింపు



అమలాపురం కలెక్టరేట్‌లో మద్యం షాపులు లాటరీ నిర్వహిస్తున్న అధికారులు

అమలాపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): గీత కులాలకు జిల్లాలో 13 మద్యం షాపులను కేటాయించారు. వీటికి సంబంధించి అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో గురువారం లాటరీ ద్వారా షాపులను కేటాయించారు. శెట్టిబలిజలకు 12, గౌడ కులస్తులకు 1 షాపు కేటాయింగా 261 దరఖాస్తులు వచ్చాయి. వీటిని గోదావరి భవన్‌లో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి లాటరీ తీశారు. అయినవిల్లి, ఆలమూరు, అమలాపురం మున్సిపాలిటీ, అమలాపురం రూరల్, ఐ.పోలవరం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, కొత్తపేట, మండపేట మున్సిపాలిటీ, ముమ్మిడివరం రూరల్, పి.గన్నవరం, రామచంద్రపురం మున్సిపాలిటీ, రామచంద్రపురం రూరల్‌లో ఆయా షాపులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు.

పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరతను భర్తీ చేస్తాం: ఎస్పీ



కొత్తపేట డీఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎస్పీ

కొత్తపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే సిబ్బందిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కొత్తపేట డీఎస్పీ కార్యాలయానికి ఎస్పీ కృష్ణారావు విచ్చేసి పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రైమ్ రేటు అదుపులో ఉందని, నేర పరిశోధనలో భాగంగా ప్రజాభాగస్వామ్యంతో జిల్లా పరిధిలో 960 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వీటిని ముఖ్యమైన కూడళ్లలో మరింత పెంచేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిద్వారా నేర పరిశోధనకు సహకారం లభిస్తుందన్నారు. రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానంగా సంచరిస్తే మొబైల్ కనెక్ట్ పరికరం ద్వారా నేరం జరగకముందే అదుపులోకి తీసుకుంటుందన్నారు. జిల్లాస్థాయిలో ఇటీవల జరిగిన ఉత్సవాలను సిబ్బంది కృషితో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నామన్నారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించి హెల్మెట్ ధరించాలన్నారు. సమావేశంలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి, రావులపాలెం సీఐలు సీహెచ్ విద్యాసాగర్, శేఖర్‌బాబు, పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు పాల్గొన్నారు.

రోడ్ల పక్కన ఎక్కడా చెత్త ఉండరాదు: డీపీవో



ఈదరపల్లిలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీపీవో శాంతలక్ష్మి

అమలాపురం రూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్ల పక్కన ఎక్కడా చెత్త ఉండకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి డి.శాంతలక్ష్మి ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతోపాటు ఆరోగ్య రక్షణలో భాగంగా సంపూర్ణ పారిశుధ్య చర్యలు చేపట్టినట్టు ఆమె తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం ఈదరపల్లి గ్రామంలో జరుగుతున్న సంపూర్ణ పారిశుధ్య చర్యలను గురువారం ఆమె పరిశీలించి పంచాయతీ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సేకరించిన చెత్తను సంపద సృష్టించే తయారీ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వర్మికంపోస్టును ఆయా కేంద్రాల్లో తయారు చేసి రైతులకు విక్రయించాలని సూచించారు. ఆమె వెంట ఈవోపీఆర్డీ బి.మంగాదేవి, కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు, డి.నాగబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి

- కలెక్టర్ మహేష్‌కుమార్
- మామిడికుదురు మండలం పాశర్లపూడిలో బైపాస్ రోడ్డు పరిశీలన



బైపాస్ నిర్వాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

మామిడికుదురు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పారిశుధ్యమనేది ఆరోగ్యమని, గ్రామాల్లో పారిశుధ్యంపట్ల ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామంలో జాతీయ రహదారి 216 రోడ్డు నిర్మాణంలో సేకరించిన భూములను గురువారం ఆయన పరిశీలించారు. భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులతో భూసేకరణలో ఉత్పన్నమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వ పరంగా న్యాయం చేకూర్చడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రాలు గ్రామాల్లోని పారిశుధ్య మెరుగుకు తోడ్పడతాయన్నారు. జిల్లాలో చెత్తనుంచి సంపద తయారీలో పంచాయతీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి జిల్లాను ఆదర్శప్రాయంగా నిలపాలని సూచించారు. సంపద కేంద్రం పనితీరుపై పారిశుధ్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుకున్నారు. ప్రభుత్వం వ్యక్తిగత, గ్రామ పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు వేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రధానంగా అపరిశుభ్రత మూలంగా అనారోగ్యాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు తడి, పొడి, ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్త సంపద కేంద్రాలకు తరలించి విభజించి వానపాములతో వర్మికంపోస్టు, ప్లాస్టిక్‌ను నేరుగా లేదా కరిగించి విక్రయాలు చేపట్టాలని సూచించారు. పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాల నిర్వహణ ద్వారా గ్రామాలను పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేలా అధికారులు కృషి చేయాలని కోరారు. సంపద కేంద్రం ద్వారా వచ్చే వర్మీకంపోస్టు ఎరువు సేంద్రీయ వ్యవసాయంలో ఉపయోగపడుతుందని, సేంద్రీయ ఉత్పత్తులకు పోటీ ప్రపంచంలో అత్యంత డిమాండ్ ఉందని తెలిపారు. వర్మీకంపోస్టు తయారీ ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మి, తహశీల్దార్ సుబ్రహ్మణ్యాచార్యులు పాల్గొన్నారు.

అధికారుల సమష్టి భాగస్వామ్యంతో.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ: జేసీ



అమలాపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి భాగస్వామ్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సూచించారు. మహిళా భద్రతా, సాధికారతకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తున్నాయని, వివిధ పథకాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువ చేసి వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆమె తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం వివిధ ప్రభుత్వశాఖల అధికారులతోసమావేశం నిర్వహించారు. అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో జిల్లాస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్టు జేసీ వెల్లడించారు. మహిళా అభివృద్ధి కోసం అమలు జరుగుతున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని డీఆర్డీఏ అధికారులకు సూచించారు. ఈనెల 8న జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులను సైతం భాగస్వాములు చేయాలన్నారు. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో సూర్యఘర్, డ్వాక్రా ఉత్పత్తులు, విశ్వకర్మయోజన, పోషకాహారం వంటి ప్రత్యేకస్టాళ్లను ఏర్పాటుచేయాలన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యంఇస్తున్నందున ఆదిశగా వినూత్న ఆలోచనలతోకార్యక్రమాలు అమలుకు చొరవ తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. స్వీయరక్షణపై మహిళలకుఅవగాహన కల్పించే కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ డాక్టర్ వి.శివశంకరప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడీ శివరామ్‌ప్రసాద్, ఎల్డీఎం కేశవవర్మ, ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి, ట్రాన్స్‌కో ఎస్ఈ రాజబాబు పాల్గొన్నారు.

సర్వేనెంబరుకు బదులుగా క్యూఆర్ కోడ్‌తో ఎల్‌పీఎం కార్డు

- ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసులురెడ్డి



రీసర్వేను తనిఖీ చేస్తున్న సీఎస్ఎస్ఎల్ఆర్ బృందం

ఉప్పలగుప్తం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): భూమి రీసర్వే అనంతరం సర్వే నెంబరుకు బదులుగా భూయజమానులకు క్యూఆర్ కోడ్‌తో ఎల్‌పీఎం కార్డులు ఇస్తారని ల్యాండ్ రీసర్వే కమిషనర్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ టి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. రీసర్వే పైలట్ గ్రామం ఉప్పలగుప్తంలో గురువారం రీసర్వే కేంద్ర కార్యాలయ ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీ చేసింది. రీసర్వే జరుగుతున్న తీరును బృందం పరిశీలించింది. గ్రామంలోని కొంతమంది రైతులతో బృంద సభ్యులు ఫోన్‌లో మాట్లాడి సర్వే గురించి తెలుసా అని అడిగారు.అనంతరంరెవెన్యూకార్యాలయంలో తనను కలిసినవిలేకర్లతో ఆయన మాట్లాడారు. గతంలో చేపట్టిన సర్వేకు కొనసాగింపుగానే రీసర్వే జరుగుతోందన్నారు. నూరుశాతం న్యాయం జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక పైలట్ గ్రామాన్ని ఎంపిక చేసిందన్నారు. రీసర్వేలో ఏలోపాలు లేకుండా అన్నిచర్యలు తీసుకున్నామన్నారు. భూయజమానులకు మూడు దశల్లో సమాచారం చేరవేసి రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్న రైతుకు కూడా క్యూఆర్ కోడ్‌తో ల్యాండ్ పోర్టల్ మెజర్‌మెంట్ నెంబర్(ఎల్పీఎం) ఇస్తామన్నారు. ఈ నెంబర్ ఆధారంగా ఎవరి భూమి ఎక్కడినుంచి ఎక్కడకు ఉందో వివరాలు వారే సులువుగా తెలుసుకోవచ్చన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహి

మహిళా చైతన్యం



ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణపై ఇంటర్ విద్యార్థిని అలుపెరగని పోరాటం

సమాజ సేవలో నైను సైతం అంటోంది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లికి చెందిన మహి అడబాల. ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణపై అలుపెరగని పోరాటం చేస్తోందీ యువ కిశోరం.

పి.గన్నవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయలో ఇంటర్మీడియట్ చదువుతున్న మహి గత ఎనిమిదేళ్లుగా అనేక అంశాలపై అవగాహన కల్పిస్తోంది. మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ ద్వారా చెట్లను పెంచడం, విద్యుత్, పెట్రోలు, డీజిల్‌లను పొదుపుగా వాడుకోవడం ద్వారా కాలుష్యం తగ్గించుకోవడంపై చైతన్యవంతం చేస్తోంది. పునరుత్పాదక శక్తులైన సోలార్, వింగ్ ఎనర్జీలకు ప్రాధానమివ్వాలంటోంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి సహచర విద్యార్థులకు, ప్రజానీకానికి అవగాహన కల్పిస్తోంది. ఇళ్ల ఆవరణల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్‌ను నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలంటూ వివిధ వేదికలతో పాటు వీడియోల ద్వారా వివరిస్తోంది.

- ఇంధన వనరుల పొదుపుపై చిత్రలేఖనం ద్వారా అవగాహన కల్పించినందుకు 2018లో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అప్పటి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ నుంచి జాతీయ అవార్డు అందుకుంది.
- విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించినందుకు 2021లో ఎన్టీపీసీ టాటా పవర్ నుంచి 'చేంజ్‌మేకర్ అఫ్ ది ఇయర్' అవార్డు అందుకుంది.



మహిని అభినందిస్తున్న లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్

- 2022లో మినిస్టరీ ఆఫ్ పవర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీఎస్ఈసీఎం సంయుక్తంగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో స్పెషల్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు.
- ఆగస్టు 15, రిపబ్లిక్‌డే నాడు కలెక్టర్ నుంచి అవార్డులు అందుకుంది.
- ప్రకృతిని మనం ప్రేమిస్తే.. అది మనల్ని కాపాడుతుందని మహి సందేశమిస్తోంది.



ఎన్టీపీసీ జీజీఎం రాజేష్‌కుమార్‌సిన్హా నుంచి అవార్డు అందుకుంటున్న మహి

మహిళలకు ఆత్మవిశ్వాసం అవసరం

● తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ● నన్నయ వర్సిటీలో ముగిసిన నారీఫెస్ట్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి, (ఇన్‌సెట్లో) మహిళా ఉద్యోగులతో కలెక్టర్, వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆత్మవిశ్వాసం అవసరమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దివాన్‌చెరువులోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న నారీఫెస్ట్ గురువారంతో ముగిసింది. సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం చేసిన కృషిని వివరించారు. సమానత్వపు హక్కును అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం నేర్చుకోవాలని సూచించారు. వర్సిటీకి మహిళా వీసీగా ప్రసన్నశ్రీ ఉండడం ఆనందదాయకమన్నారు. మరో అతిథి, వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావ వంతంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మ విశ్వనాథుల, సెంట్రల్ జైలు డీఎస్పీ వసంతకుమారి, నన్నయ వర్సిటీ ఉమెన్‌సెల్ కోఆర్డినేటర్ పి.ఉమామహేశ్వరిదేవి, తహశీల్దార్ జీఏఎస్ లక్ష్మీదేవి, జిల్లా ప్రభుత్వానుపత్రి పిల్లల వైద్యురాలు ఇంద్రజ పాల్గొన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అన్నపూర్ణకు ఉత్తమ మహిళా రైతు పురస్కారం



ఎన్టీరంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్.శారదాలక్ష్మి నుంచి అవార్డు అందుకుంటున్న అన్నపూర్ణ

కోరుకొండ, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఆచార్య ఎన్టీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరులో) గురువారం జరిగిన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నిడిగట్లకి చెందిన మహిళా రైతు వేమగిరి అన్నపూర్ణకు ఉత్తమ మహిళా రైతుపురస్కారం లభించింది. జిల్లా ఏరువాకకేంద్రం కో ఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహరావు, ఆర్.శారదాలక్ష్మి దేవి చేతులమీదుగా విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో అన్నపూర్ణను సత్కరించి, ప్రశంసాపత్రం, నగదు అందజేశారు. అన్నపూర్ణ నిడిగట్లలో ప్రకృతి వ్యవసాయం, వర్మీ కంపోస్టు తయారీ, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తోంది. ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు అందించే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాణ్యమైన, స్థిరమైన పంట దిగుబడులు పొందుతూ జిల్లాలోని రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఆమె కృషిని గుర్తించి రాష్ట్రస్థాయి మహిళా రైతు అవార్డుకు ఏరువాక కేంద్రం తరుపున ప్రతిపాదనచేశారు. తదనుగుణంగా విశ్వ విద్యాలయ అధికారులు అన్నపూర్ణను ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా రైతుగా ఎంపికైన అన్నపూర్ణను శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు అభినందించారు.

e-మహిళ





మహిళల స్వయం సాధికారతే లక్ష్యంగా పురుడు పోసుకున్న డ్వాక్రా సంఘాలు దినదిన ప్రవర్ధమానమయ్యాయి. వేల సంఖ్యలో గ్రూపులు, లక్షల్లో సభ్యులుగా మహిళలు స్థానిక వ్యాపారాలతో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. బ్యాంకులు అందించే రుణాలతో డ్వాక్రా సంఘాలు వారి ఆలోచనలకు తగినట్టు రకరకాల వస్తువులను తయారుచేసి ఎప్పటి నుంచో విక్రయిస్తున్నారు.

ఈ-కామర్స్ రంగంలోకి డ్వాక్రా సంఘాల ప్రవేశం

ఆన్‌లైన్‌లో 922 ఉత్పత్తుల వివరాలు

ఇప్పటికే 80 మంది ఎంటర్ ప్రెన్యూర్లుగా నమోదు

దిగ్గజ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మెప్మా పరిధిలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో స్వయం సహాయక సంఘాలు దాదాపు 922 రకాలు, కాకినాడ జిల్లా డీఆర్డీఏ పరిధిలోని స్వయం సహాయక సంఘాలు 897 రకాలు ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిలో అధిక శాతం చేతివృత్తులే. ఆధునికంగా ఎంతో నాణ్యతతో కూడిన ఆయా వస్తువుల అమ్మకాలకు సరైన వేదిక లేదు. దీంతో డ్వాక్రా మహిళలు నష్టాలు చవిచూస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్వాక్రా గ్రూపులకు కానీ, వారు తయారుచేసిన వస్తువులకు కానీ ఆదరణ కల్పించే కనీస చర్యలు లేవు. ప్రోత్సాహం, ఆదరణ లేకపోవడం... మరోవైపు విక్రయాలు లేక నష్టాలతో డ్వాక్రా గ్రూపు మహిళలు అయోమయంలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మానస పుత్రిక అయిన డ్వాక్రా గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారించింది. వారి ఉత్పత్తుల అమ్మకాన్ని విస్తృతపరచడం ద్వారా మహిళలు మరింత ఆర్థిక స్థిరత్వం సాధించాలని లక్ష్యం పెట్టుకుంది.

ఈ క్రమంలో మెప్మా, డీఆర్డీఏ పరిధిలోని డ్వాక్రా మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాలపై కసరత్తు చేసింది. ఇందులో భాగంగా డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకురావడం ద్వారా అమ్మకాల విస్తృతిని పెంచడంతో పాటు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తొలి దశలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 80 మంది డ్వాక్రా మహిళలను, డీఆర్డీఏ పరిధిలోని 524 మంది డ్వాక్రా మహిళలను ఆన్‌లైన్‌లో ఎంటర్‌ప్రెన్యూర్లుగా రిజిస్టర్ చేసే ప్రక్రియను దశలవారీగా చేపట్టారు. అందరినీ ఈ-కామర్స్ గొడుగు కిందకు తెస్తామని అధికారులు చెప్తున్నారు. ఇందుకు సంబంధించి డ్వాక్రా సంఘాలకు అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు.

డ్వాక్రా ఉత్పత్తులకు సంబంధించి ఆన్‌లైన్‌లో అమ్మకాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆయా జిల్లాల్లోని సీఎంఎంలు, సీవోలు, డీఆర్డీఏ నుంచి వీవోఏలు ఒక్కో గ్రామ సమాఖ్య ద్వారా కనీసం నాలుగు ఉత్పత్తులను ఓఎన్‌డీసీ వెబ్‌సైట్‌లోని మైస్టోర్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇప్పటికే మెప్మా, డీఆర్డీఏ నుంచి సుమారు 1,801 ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో పెట్టారు. చిరుధాన్యాలతో తయారుచేసిన వస్తువులు, పచ్చళ్లు, ఇంటి అవసరాలకు పనికొచ్చే సామగ్రి, ఇత్తడి వస్తువులు, చేతి అలంకరణలతో పాటు మరెన్నో ఉత్పత్తులను ఓఎన్‌డీసీ పోర్టల్‌లో ఉంచారు. ఈ వేదిక ద్వారా డ్వాక్రా ఉత్పత్తులను బుక్ చేసుకునే వినియోగదారులపై అదనపు భారం పడకుండా డెలివరీ చార్జీలను ప్రభుత్వమే భరించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలతో పోల్చుకుంటే చౌకగా వస్తువులు దొరికే వీలున్నందున భవిష్యత్తులో పెద్ద ఎత్తున డ్వాక్రా ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో విక్రయాలు జరగడం ఖాయమనే ఆశాభావాన్ని ప్రభుత్వం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రక్రియపై ప్రజల్లో ప్రచారం కల్పించాల్సి ఉంది. దిగ్గజ కంపెనీల ఉత్పత్తులన్నీ బ్రాండ్‌ను ప్రమోట్ చేసుకుంటూ పెద్ద ఎత్తున ఆన్‌లైన్ వాటా చేజిక్కించుకున్నాయి. ఓ అంచనా ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆన్‌లైన్ వేదికలపై ఇంటి అవసరాలకు ఉపయోగపడే సామగ్రిపై రోజుకు జరిగే వ్యాపారం అక్షరాలా రూ.4 నుంచి రూ.5కోట్లుగా లెక్క తేల్చారు.



బ్యాగ్‌లు తయారు చేస్తున్న డ్వాక్రా మహిళలు



మెప్మా పరిధిలో జిల్లాల వారీగా ఇలా...

కాకినాడ జిల్లాలో 12,834 గ్రామైక్య సంఘాల్లో 1,41,174 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 7820 సంఘాలకు 85,398 మంది, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3,699 సంఘాల్లో 40,484 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

డీఆర్డీఏ పరిధిలో..

కాకినాడ జిల్లాలో 1,125 సంఘాల్లో 39,500 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఆయా గ్రామైక్య సంఘాల నుంచి ఆసక్తితో పాటు ప్రాథమికంగా ఆన్‌లైన్‌లపై అవగాహన కలిగిన వారిని ఎంపిక చేసి ఎంటర్‌ప్రెన్యూర్లుగా మెప్మా, డీఆర్డీఏ రిజిస్ట్రేషన్ చేసింది. ఒక్క కాకినాడ జిల్లాలోనే వీరి సంఖ్య 560గా ఉంది. ఇప్పటికే ఆన్‌లైన్ వేదికగా జరిగిన లావాదేవీల మొత్తం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా చూస్తే అనుకున్న దానికంటే బాగా ఉన్నట్టు యంత్రాంగం చెప్తోంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నాణ్యతతో ఉత్పత్తులు తయారుచేస్తున్నా మార్కెటింగ్ అవకాశాలు లేక ఇబ్బందిపడిన తమకు కూటమి ప్రభుత్వం తీసుకున్న స్మార్ట్ నిర్ణయంతో లబ్ధి చేకూరనుందని డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా

● రెండోరోజూ కొనసాగిన మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

● కాకినాడ జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరంలో నిర్వహణ



కాకినాడ: త్రోబాల్ ఆడుతున్న మహిళా ఉద్యోగిని



కాకినాడ : జావెలిన్‌త్రోలో ...





కాకినాడ: పోటీలకు హాజరైన మహిళా ఉద్యోగులు





రాజమండ్రి : రాజమండ్రిలో ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో రెండోరోజు గురువారమూ మహిళా ఉద్యోగులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. ఉల్లాసంగా... ఉత్సాహంగా పోటీలు జరిగాయి. త్రోబాల్, జాయిలిన్‌త్రో, పాటలపోటీలు, షటిల్ బ్యాడ్మింటన్, లెమెన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్కంఠరేకెత్తించాయి. కార్యక్రమంలో ఏపీఎ న్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావు, జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణ, డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్, హాకీ కోచ్ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అర్బన్: ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, టెన్నీకాయిట్, స్పీడ్ బాల్, రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, త్రెడ్ అండ్ నీడిల్ , తదితర క్రీడలు జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగినులు పాల్గొన్నారు. ఏపీజీఈఏ మహిళా విభాగం నాయకులు సీహెచ్‌వీ లక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగినిల సమస్యల పరిష్కారానికి సంఘం తమవంతు సహకారం అందిస్తోందన్నారు. మహిళా విభాగం నాయకులు అంజలిశ్రీ, సుజాత, లక్ష్మి, హైమావతి ఆయా విభాగాల మహిళా టీమ్స్‌కు నాయకత్వం వహించారు. కాగా ఎనిమిదో తేదీన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాలులో సాయంత్రం నాలుగు గంటలకు మహిళా దినోత్సవ సభను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట కట్లపాము కలకలం



ఇంజన్ పార్ట్‌లో దూరిన పాము

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : కాకినాడ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ భవన్ దుకాణాల వద్ద గురువారం కట్లపాము కలకలం సృష్టించింది. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనంలోకి దూరడంతో వాహనదారుడు బెంబేలెత్తిపోయాడు. దీంతో ఒక్కొక్క పార్ట్‌ను తీసి చాకచక్యంగా బయటకు తీశారు. అనంతరం జనావాసాలకు దూరంగా విడిచిపెట్టడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



బైకు పార్ట్ మధ్యలో ఇరుక్కుంటూ..



ఇలా చాకచక్యంగా బయటకు...

విషాద జర్నీ..!

జీవ నోపాధికి తమ స్వగ్రామాలను విడిచి మహానగ రానికి వెళ్లారు. వారంతా తమ స్థాయికి తగిన వృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారు. తమ గ్రా మంలో జాతర జరుగుతుందని కుటుంబ సభ్యు లతో ఆనందంగా గడుపుదామని, బంధువులంద రికి వస్త్రాలు పెడదామని ఆనందించిన ఓ వ్యక్తి తన కుటుంబానికి ఆ కబురు చెప్పి బయలు దేరాడు. మరో మహిళ తమ బంధువుల వివాహానికి బయలుదేరింది. బంధువులతో చాలా కాలం తర్వాత తమ బంధువులను అందరినీ నీననీచూడబో తున్నానని ఎంతో సంతోషంతో తమ ప్రయాణా న్ని కొనసాగించారు. తమ గ్రామంలో జరిగే విగ్ర హ ప్రతిష్ఠకార్యక్రమంలో పాల్గొనడానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులను నిర్వర్తిస్తున్న యువతి బ యల్దేరి వస్తోంది. వీరందరి కుటుంబాల్లోని సంతోషాన్ని లారీ రూపంలో మృత్యుదేవత మింగే సింది.



సంఘటనా స్థలంలో రోడ్డుపై పడ్డ గాజుముక్కలతో భయంకరంగా ఉన్న దృశ్యం

- టైరు పంచరై రోడ్డుపై ఆగిపోయిన లారీ
- లారీని వెనుక నుంచి ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు
- బస్సు డ్రైవర్‌తో సహా ముగ్గురు ప్రయాణికుల మృతి
- 21 మందికి తీవ్ర గాయాలు
- హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు వస్తుండగా ప్రమాదం

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నుంచి కాకినాడకు రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి 34 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఏలూరు సమీపంలోని చొదిమెళ్ల వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ టైర్లు పేలిపోవడంతో రోడ్డుపై నిలిపివేశారు. హైవే పెట్రోలింగ్ వాహనాలు ఆలారీ సమీపంలో హెచ్చరిక రేడియం స్టిక్కర్‌బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అసలు పెట్రోలింగ్ వారు కాన రాలేదు. దీంతో ఆ లారీని అక్కడే ఉంచి డ్రైవర్, క్లీనర్ అక్కడ ఉంచి పక్కనే ఉన్న డివైడర్ వద్దకు వెళ్లి నిద్రించారు.రమణ ట్రావెల్ బస్సుకు ముందు వెళ్తున్న మరో బస్సు డ్రైవర్ లారీని గమనించి ఒకసారిగా కుడివైపునకు వెళ్లి ఆ లారీని తప్పించి ముందుకెళ్లిపోయాడు. అయితే ఆబస్సు వెనుకే వస్తున్న రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ లారీని తప్పించలేక వేగంగా ఢీ కొనడంతో బస్సు బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో ప్రైవేటు బస్సు డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా మరో 21మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి అం బులెన్సులో హైవే పెట్రోలింగ్ టీమ్ తరలించారు.

జాతరకు వస్తూ..

భీమడోలులోని గుర్రాల చెరువునకు చెందిన బొంతు భీమేశ్వరరావు (43)కు భార్య వెంకటలక్ష్మి, కుమారుడు పార్థసారథి విజయవాడ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్నాడు. కుమార్తె జేష్ఠవి 9వ తరగతి చదువుతోంది. భీమేశ్వరరావు హైదరాబాద్‌లో పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తమ గ్రామంలో ఈనెల 9వతేదీ నుంచి జాతర ఉండడంతో గ్రామానికి రావాలని బంధువులకు ఫోన్లు చేసి ఆహ్వానించారు. అందరికీ నూతన వస్త్రాలు పెట్టాలని ఆ కుటుంబ సభ్యులు భావించారు. హైదరా బాద్‌లో బయలుదేరిన భీమేశ్వరరావు గత రెండు నెలల నుంచి కష్టపడిన సొమ్మును తన బ్యాగ్‌లో పెట్టుకుని బయలుదేరుతూ తన కుమార్తెతో మూడుసార్లు ఫోన్‌లో మాట్లాడాడు. కుమార్తెకు ఇష్టమైన కేక్‌ను హైదరాబాద్ నుంచి తీసుకొస్తున్నానని చెప్పాడు. తండ్రి రాక కోసం గురువారం ఉదయం నుంచే ఎదురు చూస్తున్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదు. చివరకు పోలీసులు ఫోన్‌చేసి ఆస్పత్రికి రావాలని చెప్పడంతో అక్కడకు చేరుకున్న వారు భీమేశ్వరరావు మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయారు. ఆ కుటుంబానికి ఇంటి పెద్ద కోల్పోవడంతో కుటుంబం మొత్తం దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయింది.

బంధువుల ఇంట్లో పెళ్లికి వస్తూ..

కాకినాడజిల్లా కాజులూరు మండలం కాలావారిపేట పల్లిపాలానికి చెందిన జుత్తిగ భవాని (38)కి భర్త చిన అప్పారావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ చదువుతుండగా, చిన్న కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతు న్నాడు. కొంతకాలం నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. బంధువుల ఇంట్లో వివాహం జరుగుతుందని ఆ వివాహానికి భవాని హాజరయ్యే నిమిత్తం బయలుదేరి వస్తూ మార్గమధ్యలో మృత్యువాత పడింది.

విగ్రహ ప్రతిష్ఠకు వస్తూ....

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లికి చెందిన మటపర్తి భవాని (23) హైదరాబాద్‌లోని టీసీఎల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. ఆమె తండ్రి రైతు. తల్లి గృహిణి. సోదరుడు డిగ్రీ చదువుతున్నాడు. తమ గ్రామంలో విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం హైదరాబాద్ నుంచి బయలుదేరి బస్సులో వస్తూ మార్గమధ్యలోనే మృత్యువాత పడింది. ఆమె తండ్రి రాజు ఆస్పత్రికి చేరుకుని కుమార్తె మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయాడు.

● రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ కాకినాడకు చెందిన ముంగంటి మధుసూదన్ (38) కూడా మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను ఏలూరు ప్రభుత్వా స్పత్రిలో కొట్టుమిట్టాడుతూ కొద్ది సేపటిలోనే మృత్యువాత పడ్డాడు. అయితే అతని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే రమణ ట్రావెల్స్‌కు చెందిన వారు ఒక్కరు కూడా రాకపోవడం గమనార్హం. వారుకు సంబంధించిన సెల్‌ఫోన్లు అన్ని స్విచ్ ఆఫ్ చేశారు.

● క్షతగాత్రులు వీరే..

ప్రమాదంలో 21 మంది తీవ్ర గాయాలయ్యారు. వీరిలో ముగ్గురు పిల్లలు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. కోలా సురేఖ, కోలా రాజబాబు, కోలా లిఖిత, వనమనీడి ఆదిలక్ష్మి, మద్దాల కీర్తి, మాచర్ల సుజాత, మండపాక బాలాజీ, మండపాక శ్రీదేవి, మండపాక హరిణి, మండపాక శశిరేఖ, ఆర్నాలకంటి శ్రీలక్ష్మి, కోట వేణి, జి.మణికంఠ (క్లీనర్)పువ్వల శ్యామ్‌కుమార్, శీలంప్రకాష్, ఎం.ప్రతాప్, పి.అక్కమ్మ, పి.హేమలత, గొణజ విజయ్‌కుమార్, రామిశెట్టి సోమసత్యనారాయణ, టి.రవికుమార్ గాయాలపాలయ్యారు.

హైవే పెట్రోలింగ్ వైఫల్యం ప్రమాదానికి కారణం

16వ నెంబర్ జాతీయ రహదారి మెయింటినెన్సును నిర్వహిచే సంస్థ జాతీయ రహదారి వెంబడి నిరంతరం గస్తీ కొనసాగిస్తూ ఉండాలి. ఎక్కడైనా ఏదైనా వాహనం ఆగిపో యిన వెంటనే అక్కడ తగిన రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. అవసరమైతే ఆ వాహనాన్ని క్రేన్లతో పక్కకు తీయించాలి. టోల్‌గేట్ల వద్ద సొమ్ములు వసూలు చేస్తున్న సంస్థయే ఈ బాధ్యతలను చేపట్టాలి. తూతూ మంత్రంగా రహదారిపై పెట్రోలింగ్ పె ట్టారు. వాస్తవానికి పది కిలోమీటర్లు ఒక పెట్రోలింగ్ వాహనం ఉండాల్సి ఉండగా ఏకంగా 30 కిలోమీటర్లకు ఒక వాహనాన్ని నామమాత్రంగానే పెట్టారు. వీరు కూడా టోల్‌గేటు వద్దో ఇతర ప్రాంతంలో వాహనం పెట్టుకుని ఉంటున్నారే తప్ప పెట్రోలింగ్ చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా చొదిమెళ్ల వద్ద నిలిచిన లారీని హైవే పెట్రోలింగ్ సిబ్బంది సకాలంలో తొలగించినా, అక్కడ తగిన జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రమాదం జరిగేది కాదని నిపుణులు చెప్తున్నారు.

బంధువుల ఇంట్లో పెళ్లికి వచ్చి మృత్యువాత



జిత్తుగ భవాని(ఫైల్)

తాళ్లరేవు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మండలం పల్లిపాలెం శివారు కాలావారిపేటకు చెందిన జిత్తుగ భవాని (38), చిన అప్పారావు భార్యాభర్తలు. వీరి కుమారుడు హర్షకుమార్ వైజాగ్‌లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. మరో కుమా రుడు భాను హైదరాబాద్‌లో ఇంటర్ పరీక్షలు రాస్తున్నాడు. 14 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం భార్య, పిల్లలతో అప్పారావు హైదరాబాద్ వచ్చాడు. పనిచేసుకుని జీవిస్తున్నారు. రామచంద్రపురంలో బంధువుల ఇంట్లో పెళ్లికి భవాని బుధవారం రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్ ఎర్రగడ్డలో బస్సు ఎక్కింది. ఏలూరు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బంధువులు కాలావారిపేటలో భవాని మృతదేహం కోసం ఎదురుచూస్తున్నారు.

ఆలయ ప్రతిష్ఠకు వస్తూ తిరిగిరాని లోకాలకు..



మట్టపర్తి భవాని(ఫైల్)

జగ్గంపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన మట్టపర్తి భవాని (23)గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి కాకినాడ వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఏలూరు రూరల్‌లో ఇసుక లారీ ఢీ కొట్టడంతో బస్సు తిరగబడింది. దీనిలో భాగంగా భవాని ఆ బస్సులో ఉండటంతో ఆమె మృతి చెందినట్లుగా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ఠ చేయడంలో భాగంగా కలియుగ దైవం వెంకటేశ్వరస్వామికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న భవాని పట్టువస్త్రాలు ఇస్తానని మొక్కుకోవడంతో మొక్కు తీర్చుకోవడానికివస్తూ దారిమార్గంలో నే ఆ స్వామివారి సన్నిధికి చేరిందని కాట్రావుల పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.







మృత దేహాలను సంఘటనా స్థలం నుంచి తరలిస్తున్న ఎస్‌ఐ దుర్గాప్రసాద్, క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, మృతి చెందిన డ్రైవర్, ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

15న జిల్లా పరిషత్ సర్వసభ్య, బడ్జెట్ సమావేశం

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 15న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహిస్తామని జిల్లా పరిషత్ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధలకు లోబడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమావేశం ఆరోజు ఉదయం 10.30 గంటల నుంచి నిర్వహించ నున్నామని తెలియజేశారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు హాజరుకావాలని సీఈవో కోరారు.

చినజగ్గంపేట పౌల్ట్రీఫారంలో తనిఖీలు

● 27.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

గొల్లప్రోలురూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం చినజగ్గంపేటలోని మైత్రి పౌల్ట్రీఫారంలో గురువారం సివిల్‌సప్లైస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 27.50 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పౌల్ట్రీ ఫారంలో బుధవారంరాత్రి తనిఖీలు నిర్వహించిన గొల్లప్రోలు తహసీల్దారు సత్యనారాయణ అక్కడ బియ్యం నిల్వలు గుర్తించి వాటిని గదిలో వేసి సీల్ చేశారు. గురువారం వచ్చిన సివిల్‌సప్లైస్ డిప్యూటీ తహసీల్దారు వి.భారతి ఇతర అధికారులు వాటిని పరిశీలించి రేషన్ బియ్యంగా నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. 6(ఏ) కింద కేసులు నమోదు చేశారు. అదే విధంగా పౌల్ట్రీఫారమ్ నిర్వాహకుడు అల్లుమల్లు కృష్ణపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీటీ భారతి గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వాధీనం చేసుకున్న 27.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లైస్ స్టాకు పాయింటుకు తరలించారు.

సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి రూ.1.66 లక్షల విరాళం



ఈవో సుబ్బారావుకు విరాళం ఇస్తున్న దాత

అన్నవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి గురువారం ఒకదాత రూ 1,66,323 విరాళం ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండ లం రుస్తుంబాడకు చెందిన బి.కృష్ణప్రసాద్ ఈ మొత్తాన్ని ఈవో సుబ్బారావుకు ఇచ్చారు. దాతను ఆయన అభినందించి వారికి స్వామి వారి ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు అందజేశారు. పీఆర్వో కృష్ణారావు తదితరులు ఉన్నారు.

10న ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా

అమలాపురంటౌన్/కాకినాడ కార్పొరేషన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, కోనసీమ జిల్లాలోని వివిధ కంపెనీల్లో ఉన్న అప్రంటీస్ ఖాళీలను భర్తీచేసేందుకు కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో అప్రంటీస్ మేళా-2025 నిర్వహిస్తున్నట్లు కాకినాడ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎంవీజీ వర్మ తెలిపారు. 10వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీఐ పాసైన విద్యార్థులు అప్రంటీస్ మేళాకు హాజరుకావాలి. ప్రముఖ పరిశ్రమల నుంచి మేనేజ్‌మెంట్, సిబ్బంది వచ్చి అప్రంటీస్ ట్రైనీలను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో వివిధ ట్రేడ్‌లలో ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఎన్‌సీసీ సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో అప్రంటీస్ మేళాకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు సెల్ 8639230775ను సంప్రదించాలని కోరారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కె.గంగవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగాలేని వ్యక్తి నిండు జీవితాన్ని బలితీసుకున్న సంఘటన మండలంలో జరిగింది. పామర్రు ఎస్.ఐ. ఎస్.కె. జానీ బాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుందరపల్లి గ్రామానికి చెందిన అడపా శ్రీనివాస్(42) ఇటీవల కొన్నిరోజుల నుంచి మానసిక సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లి కూళ్ల ఏటిగట్టు వద్ద పొలాల్లోని పాకలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య రమాదేవి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్.ఐ. చెప్పారు.

అగ్నిప్రమాదంలో పొగాకు బేరన్ల దగ్ధం

● వేర్వేరుచోట్ల ఘటనలు

● లబోదిబోమంటున్న రైతు

గండేపల్లి, మార్చి6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో రామయ్యమ్మపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన మైలవరపు వెంకటరావు(పెద్దకాపు) అనే రైతు పొగాకు బేరన్ అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొగాకు వేడిచేసే సమయంలో ఇనుప జిడ్డుగొట్టం బాగా వేడెక్కి ఎర్రగామారిపోవడంతో పొగాకు ఆకులు రాలి గొట్టంపైపడి ప్రమాదవశాత్తు ఆకులు అంటుకుని మంటలు చెలరేగి లోపల ఉన్న పొగాకు, బేరన్‌లో ఉన్న సామాగ్రి అంతా పూర్తిగా కాలిపోయిందన్నారు. నష్టం సుమారు రూ.5లక్షలు ఉంటుందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మంటలు అదుపు చేసేందుకు జగ్గంపేట ఫైర్‌స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు మొత్తం కాలిపోయింది. రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నాడని ఇప్పుడు పంట అగ్నిప్రమాదానికి గురై కాలిపోవడంతో ఏం చేయాలో అర్థంకాక లబోదిబోమంటున్నాడు. అధికారులు ఆదుకోవాలని బోరున విలపిస్తున్నాడు. కాగా మంటలు చుట్టుపక్కల వ్యాప్తి చెందకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని చర్యలు తీసుకున్నారు.



రామయ్యమ్మపాలెంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న పొగాకు బేరన్

వాదాలకుంటలో పొగాకు బేరన్ దగ్ధం

గోపాలపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన గెడా కుమారి పొగాకు బేరన్ గురువారం కాలిబూడిదైంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గెడా కుమారికి చెందిన బేర్న్‌లో గురువారం 11గంటల సమయంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి బేర్న్‌లో పొగాకు మొత్తం కాలిబూడిదైనట్లు తెలి పారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి వెళ్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేశామన్నారు. అయినప్పటికీ మంటలు అదుపులో లేకపోవడంతో జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక అధికారి అబ్రహం తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. అప్పటికే బేర్న్ పూర్తిగా కాలిపోయిందన్నారు. అగ్నిప్రమాదంలో సుమారు రూ.5లక్షలు పొగాకుకు ఆస్తినష్టం వాటిల్లినట్లు జంగారెడ్డిగూడెం అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారని అన్నారు.



వాదాలకుంటలో కాలుతున్న పొగాకు బేరన్ నుంచి బయటకు వస్తున్న పొగ

జనసేన ఆవిర్భావ సభకు చురుగ్గా ఏర్పాట్లు

● బారికేడింగ్, చదును చేసే పనులు

● పరిశీలించిన కాకినాడ ఎంపీ ఉదయ్

పిఠాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా పిఠాపురం మండలం చిత్రాడ శివారు ఎస్‌బీ వెంచర్స్ ఆవరణలో ఈనెల 14న నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. బహిరంగ సభ ప్రాంగణం, సభకు వచ్చే మార్గాలు, స్వాగత ద్వారాలు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా సభాప్రాంగణానికి వచ్చేందుకు హెలిప్యాడ్ ఏర్పాటు పనులను నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి, సభా ప్రాంగణాన్ని శుభ్రంచేసి చదును చేస్తున్నారు. గురువారం భారీ కేడింగ్ పనులను ప్రారంభించారు. పనులు జరుగుతున్న తీరుని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్ పరిశీలించారు.



సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ తదితరులు

సభకు ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు దేశ, విదేశాల నుంచి వచ్చే నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఇబ్బ ంది లేకుండా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లు ఉండాలని సూచించా రు. ఆయన వెంట జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడు, సూరవరపు సురేష్, రావు అక్షయ్, దానం లాజర్ బాబు తదితరులు ఉన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లను జనసేన కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాసరావు పరిశీలించారు.

కోనసీమలో నందమూరి కుటుంబం సందడి

● ఓ వివాహ వేడుకకు హాజరైన కల్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ భార్య, తల్లి



గాయిత్రి, అఖిల్ దంపతులను ఆశీర్వదిస్తున్న సినీ హీరో కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని, భార్య ప్రణతి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

పి.గన్నవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లాలో సినీ హీరో కల్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి, భార్య సందడి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు చాకలిపాలెం కన్వెన్షన్ హాల్‌లో ప్రముఖ పంచాగకర్త, సిద్ధాంతి కారుపర్తి కోటేశ్వరావు కుమార్తె గాయత్రి వివాహం జరిగింది. దీనికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. సినీహీరో నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని, భార్య లక్ష్మీప్రణతిలతో పలువురు కుటుంబసభ్యులు వివాహ వేడుకకు హాజరై గాయత్రి, అఖిల్‌ను ఆశీర్వదించారు. నందమూరి కుటుంబీకులతో పలువురు సెల్ఫీలు తీసుకుని సందడి చేశారు. కాసేపటికే వారంతా కళ్యాణమండపం నుంచి వెనుదిరిగారు. కాగా కారుపర్తి కోటేశ్వరావు సిద్ధాంతి జూనియర్ ఎన్టీఆర్ వివాహం జరిపించారు. అప్పటి నుంచి ఆయనకు వారి కుంటుంబంతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. పలుమార్లు కోనసీమ జిల్లాలోని మొగలికుదురులో ఉన్న శివాలయంలో కూడా జూనియర్ ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారని, అదే సాన్నిహిత్యంతో కోటేశ్వరరావు కుమార్తె గాయత్రి వివాహ వేడుకకు హాజరయ్యారని తెలిసింది. అసెంబ్లీ స్పీకర్ అయన్నపాత్రుడు ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులు గాయత్రి, అఖిల్‌ను ఆశీర్వదించారు.

వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలను విజయవంతం చేయాలి

● వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీకర్



వాడపల్లి వెంకన్న ఆలయంలో కల్యాణోత్సవాలపై సమీక్షిస్తున్న ఆర్డీవో శ్రీకర్

ఆత్రేయపురం, మార్చి6(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ పేర్కొన్నారు. గురువారం ఆలయంలోని వివిధ శాఖల అధికారులతో తొలివిడత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 7 నుంచి 13వరకు జరిగే కల్యాణోత్సవాలకు లక్షలాది మంది యాత్రికులు తరలిరానున్నారు. నోటిఫైడ్ ఫెస్టివల్ కావడంతో వివిధ శాఖల అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఏప్రిల్ 8న తీర్థం, రథోత్సవం, కల్యాణోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖలవారీగా ఆయన సమీక్షించారు. స్వామివారి ఉత్సవాలలో సుమారు 80 మంది పారిశుధ్య కార్మికులను నియమించి చర్యలు చేపడుతున్నట్లు డీఎల్పీవో పి.రాజు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు 120మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నట్లు ఎస్.రాము తెలిపారు. వివిధ డిపోల నుంచి సుమారు 60 బస్సు సర్వీసులు వాడపల్లి నడుపుతామని రావులపాలెం ఆర్టీసీ డీఎం రమణ తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, అగ్నిమాపక, మత్స్యశాఖ, వైద్యశాఖ తదితర విభాగాలకు చెందిన అధికారులు స్వామివారి ఉత్సవాలకు చేపట్టే ఏర్పాట్లపై వివరించారు. రెండవ దఫా నిర్వహించే సమావేశంలో పూర్తిస్థాయిలో చర్చించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు స్వామివారి ఉత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లను సమావేశంలో వివరించారు. అనంతరం స్వామివారి కల్యాణం జరిగే ప్రదేశం వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పుష్కరఘాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్, ముదునూరి వెంకట్రాజు, ఉప సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి అవార్డు



సర్టిఫికెట్ అందిస్తున్న ఐటీడీఏ పీవో సింహాచలం

రంపచోడవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించినందుకుగానూ కేంద్ర ప్రభుత్వం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి అవార్డు ప్రకటించిందని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. నేషనల్ హెల్త్‌సిస్టం ద్వారా ముస్కాన్ టీం సభ్యులు డాక్టర్ గోపాల్, డాక్టర్ రియాజ్ గత జనవరిలో ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పరిశీలించా రన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రికి గుర్తింపు సర్టిఫికెట్ మంజూరు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారెడ్డి, ఆర్ఎం వెంకటఇందిర, వైద్యాధికారులు ఆదిలక్ష్మి, క్రాంతి, సుగుణ, ప్రేమ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం పనులను పరిశీలించిన కాకినాడ కలెక్టర్



లోవ కొత్తూరు వద్ద పోలవరం పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

తునిరూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సన్ మోహన్ షగిల్ పరిశీలించారు. తుని మండలంలో హంసవరం చేపూరు లోవ కొత్తూరు ప్రాంతాల్లో ఈ పోలవరం పనులను కలెక్టర్ పరిశీలించారు. కుమ్మరిలోవ తాళ్ళురుల్లో ఇటీవల రైతులు చేస్తున్న ఆందోళనపై కలెక్టర్ తహసీల్దార్ ప్రసాద్‌ను ఆరా తీశారు. భూములు కోల్పోయిన రైతులకు భూములు ఇచ్చేం దుకు ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ భూములు లభ్యతను పరిశీలించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం
అల్లవరం,మార్చి6(ఆంధ్రజ్యోతి):బెండమూర్లంక సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు, ట్రీకటింగ్ పనుల్లో భాగంగాశుక్రవారం ఉదయం 8నుంచి 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ కె.రాంబాబు తెలిపారు. బెండమూర్లంక, కొమరగిరిపట్నం, ఓడలరేవు, తుమ్మలపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని ఏఈవెంకటేశ్వరరావు తెలిపారు.

చిన్నా సెంటర్‌కు చేరిన వెంకన్న రథం
యానాం,మార్చి6(ఆంధ్రజ్యోతి):యానాం శ్రీభూ సమేత వెంటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారి రథం యానాం చిన్నాసెంటర్‌కు చేరింది. ఈనెల1న ప్రారంభమైన కల్యాణోత్సవాలు ఈనెల23వరకు జరగనున్నాయి. ఈనెల13న జరిగే రథయాత్ర నేపథ్యంలో కొత్తబస్టాండ్‌లోని షెడ్డు నుంచి చిన్నాసెంటర్‌కు రథాన్ని తీసుకువచ్చారు.

పశువులకు బీమాతో రైతులకు ఎంతో మేలు

- పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ విజయారెడ్డి


వన్నెచింతలపూడిలో పాడి పశువులను పరిశీలిస్తున్న సహాయ సంచాలకుడు విజయారెడ్డి

అమలాపురం రూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పశువులకు బీమా.. రైతులకు ధీమా అనే నినాదంతో పశు బీమా పథకాన్ని పాడి రైతులకు చేరవేయాలని పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఎల్.విజయారెడ్డి తెలిపారు. పాడి పశువులు అకస్మాత్తుగా చనిపోతే రైతుకు ఆర్థికంగా నష్టం కలుగుతుందన్నారు. రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం పశు బీమా పథకాన్ని చేపట్టిందన్నారు. వన్నెచింతలపూడిలో పశువైద్యాధికారిణి డాక్టర్ పూర్ణిమా నాగలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన పశు బీమా అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈత ఈనిన పశువులన్నింటికీ బీమా పథకం వర్తిస్తుందన్నారు. రూ.15వేలు నుంచి రూ.30వేల వరకు బీమా చేయడం జరుగుతుందని, రూ.15వేలకు రూ.200, రూ.30వేలకు రూ.400 రైతులు ప్రీమియంగా చెల్లిస్తే మూడేళ్ల కాలపరిమితికి బీమా వర్తింప చేస్తారన్నారు. రూ.30వేలు విలువగల పశువుకు మూడేళ్లకు బీమా చేయించాలంటే ప్రైవేటు సంస్థలు రూ.3500 ప్రీమింగా తీసుకుంటున్నారని ప్రభుత్వం కేవలం రూ.400కే బీమా చేయిస్తుందన్నారు. వివరాలకు దగ్గరలో ఉన్న పశు వైద్యాధికారిణి సంప్రదించాలన్నారు. వన్నెచింతలపూడి గ్రామంలో 22గేదెలకు బీమా చేసినట్టు పశు వైద్యాధికారి డాక్టర్ నాగలక్ష్మి తెలిపారు రైతులు నడింపల్లి రామరాజు, చంటిరాజు, భూపతిరాజు శ్రీనివాస్, వెంకట్రామరాజు, కరెళ్ల భాస్కరరావు, కరెళ్ల సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, రమణ, మౌనిక పాల్గొన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- క్రాస్‌బండ్ల ఏర్పాటుకు ఆదేశాలు
- నీటి ఎద్దడి పొలాలు కలెక్టర్ పరిశీలన


మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ఐ.పోలవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రబీలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన సాగునీటి ఎద్దడి పొలాలను పరిశీలించారు. శివారు ఆయకట్టు భూములకు నీటి ఎద్దడి నివారణకు డ్రెయిన్లకు అడ్డుకట్టలు వెయ్యాలన్నారు. మండలంలోని బ్యాంక్ కెనాల్ పరిధిలో జి.వేమవరం, జి.మూలపొలం, గుత్తెనదీవి ప్రాంతాలకు సాగు నీటి లభ్యతపై కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగునీటి సరఫరా మ్యాప్‌లు పరిశీలించారు. ఒక్క ఎకరా పొలం కూడా ఎండిపోకుండా చూడాలని జలవనరుల అధికారులకు సూచించారు. డ్రెయిన్లలో క్రాస్ బండలు ఏర్పాటు చేసి, ఇంజన్ల ద్వారా నీటిని మళ్లించి పంటను కాపాడాలని అధికారులకు సూచించారు. వంతులవారీగా వారానికి మూడు రోజులు నీరిస్తున్నా సరిపోవడం లేదని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. వ్యవధిని అయిదు రోజులకు పెంచాలని రైతులు కోరగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఇంజన్ల ద్వారా నీటి మళ్లింపునకు అయ్యే ఖర్చు రైతులు భరించలేరని, ఖర్చును ప్రభుత్వమే చెల్లించాలని నీటి సంఘాల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.మాధవి, సర్పంచ్ నల్లా సుదర్శనం, చోడిశెట్టి బ్రహ్మానందం, రైతులు కొండమూరి విజయబాబు, మద్దింశెట్టి రాజబాబు, తహసీల్దార్ చిక్కాల విజయశ్రీ, ఇరిగేషన్ జేఈ ఈశ్వర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణానికి రూ.35లక్షల నిధులు


అల్లవరం ఆసుపత్రి వద్ద సెప్టిక్ ట్యాంకు డ్రైన్‌ను పరిశీలిస్తున్న పీఆర్ డీఈఈ రాజ్‌కుమార్, దెందుకూరి బృందం

అల్లవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అల్లవరం సామాజిక ఆసుపత్రి వద్ద సెప్టిక్ ట్యాంకు నుంచి డ్రైన్ నిర్మాణానికి తహశీల్దార్ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.35లక్షలు నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ డీఈఈ పీఎస్ రాజ్‌కుమార్ అన్నారు. గురువారం అల్లవరం సామాజిక ఆసుపత్రి వద్ద డ్రైన్ నిర్మాణ స్థలాన్ని, రోడ్డు నిర్మించే ప్రాంతాలను డీఈఈతో పాటు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, కూటమి నాయకులు పరిశీలించారు. ఆసుపత్రి సెప్టిక్ ట్యాంకు నుంచి కొబ్బరి తోటల నుంచి వ్యర్థపు నీరు లీకేజీ అవుతుందని సత్వర చర్యలు తీసుకోవాలని నడింపల్లి సూర్యనారాయణరాజు అధికారులకు వివరించారు. ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే రోడ్డు కూడా పాడైనందున త్వరితగతిన నిర్మించాలని దెందుకూరి కోరారు. టీడీపీ, జనసేన కూటమి నాయకులు కంకిపాటి వీరబాబు, బండిగుప్తావు సత్తిబాబు, మామిడిశెట్టి శ్రీరామ్, కొప్పిశెట్టి రామకృష్ణారావు, పోలమూరి బాబూరావు, కంకిపాటి సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గుత్తుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి


మండల కార్యాలయంలో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఉప్పలగుప్తం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చెయ్యాలని సమగ్రశిక్ష జేఏసీ డిమాండ్ చేసింది. హెచ్‌ఆర్ పాలసీ అమలు, వేతనాల పెంపు, ఈపీఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ, కారుణ్య నియామకాలు, నిర్దిష్ట జాబ్ చార్ట్, ఉద్యోగవిరమణ వయస్సు పెంపు, గ్రాట్యుటీ అమలు విషయాలపై ఇప్పటికీ స్పందన లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, పాఠశాలల వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈనెల 8న జిల్లా కేంద్రంలోనూ, 11న విజయవాడలోను నిరసన దీక్షలు చేసేందుకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్. గంగాధరరావు, జనిపల్లి అశోక్‌కుమార్, కుంచే సత్తిబాబు, వెంకటేష్, పండు మురళి, ఎన్.వెంకట్రావు, అన్నపూర్ణ, నాగలక్ష్మి, మంగాదేవి, ఎన్.బేబి, నూకల ప్రసాద్, ఎం.లవకుమార్, కడలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొలిసారిగా రూ.800, రూ.900 నాణేలు విడుదల





అమలాపురం టౌన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జైన తీర్థంకరుడు పార్శ్వనాథ్ భగవాన్ పేరిట ముంబై టంకశాల రూ.800, రూ.900 ముఖ విలువతో వెండి నాణేలను ముద్రించింది. దేశంలో తొలిసారిగా రూ.800, రూ.900 విలువలతో నాణేలను ఒకేసారి విడుదల చేయడం విశేషం. పార్శ్వనాథ్ భగవాన్ 2800వ జయంతి, 2900వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నాణేలను విడుదల చేశారు. జైనుల ఆరాధ్య దైవమైన భగవాన్ మహావీరుని కంటే 250 సంవత్సరాల ముందే పార్శ్వనాథ్ భగవాన్ జన్మించారు. రాజకుటుంబంలో జన్మించిన పార్శ్వనాథ్ భగవాన్ రాజ్య భోగాలన్నింటినీ విడిచిపెట్టి జ్ఞాన సముపార్జన కోసం సన్యాసం స్వీకరించారు. ఆయన పేరిట ముద్రించిన 40 గ్రాముల బరువైన ఈ నాణేలను పూర్తిగా వెండితో తయారుచేశారు. నాణేనికి వెనుకవైపున పార్శ్వనాథ్ భగవాన్ ముఖ చిత్రాన్ని ముద్రించారు. అరుదైన ఈనాణేలను అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన పుత్సా కృష్ణకామేశ్వర్ ప్రత్యేక ఆర్డరుపై రప్పించారు.

ఆశ వర్కర్లను అరెస్టుచేయడం దారుణం

ముమ్మిడివరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కమిటీ పిలుపుతో ఆశ వర్కర్లంతా నిరసన తెలిపేందుకు సొంత వాహనాల్లో విజయవాడ తరలి వెళుతుండగా పోలీసులు వారిని అడ్డుకుని ఎక్కడికక్కడ అరెస్టు చేయడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంభించడంతో ప్రజాగ్రహానికి గురై అథోగతి పాలైందన్నారు. సమస్యలను తెలిపేందుకు ఎక్కడికక్కడ ధర్నాలు, నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు.

కుండలేశ్వరంలో వసతులు కల్పించాలి

అమలాపురం టౌన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా పేరొందిన కుండలేశ్వరం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు. జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రోజుకు నాలుగు ట్రిప్పుల బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని కుండలేశ్వరంలో ప్రత్యేక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్నానఘట్టాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. నాయకులు పితాని బేబిరావు, కొనుకు వెంకటేశ్వరరావు, యండమూరి శ్రీనివాస్, మల్లేశ్వరరావు, యాతంగి రామకృష్ణారావు, కొపనాతి తాతాజీ, కాండ్రేగుల సత్యదీప్, దొమ్మేటి నాగరాజు, పోతాబత్తుల శ్యామ్, చీకురుమెల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ పరంజ్యోతి మృతి



ఉప్పలగుప్తం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఎస్.కొత్తపల్లి గ్రామ రెవెన్యూ సహాయకుడు మధుర పరంజ్యోతి(58) గురువారం గుండె పోటుతో మృతి చెందాడు. తహసీల్దార్ వాసా శామ్యూల్‌దివాకర్ పరంజ్యోతి మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గ్రామ సర్పంచ్ కుంచే చిట్టికుమారిచిన్ని, సహచర వీఆర్‌ఏలు, గ్రామ రెవెన్యూ అధికారులు పరంజ్యోతి మృతికి సంతాపం తెలిపారు.

పాఠశాలల్లో సోషల్ ఆడిట్‌ను పరిశీలించిన సీఎంవో


సోంపల్లిలో సోషల్ ఆడిట్‌ను పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష సీఎంవో సుబ్రహ్మణ్యం

రాజోలు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రాజోలు మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో సీఆర్ఎంటీలతో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌ను సమగ్ర శిక్ష సీఎంవో బి.సుబ్రహ్మణ్యం గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన సోంపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో సీఆర్ఎంటీతో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఈసోషల్ ఆడిట్ అనేది పాఠశాల స్కూలు మేనేజ్‌మెంట్ ఛైర్మన్ సమక్షంలో ప్రభుత్వంతో పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యార్థుల విద్యా ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా వ్యూహాలు, పాఠశాలల తరగతి గదులు, టాయిలెట్లు తదితర అంశాలను పరిశీలించి యాప్‌లో నమోదు చేస్తామని తెలిపారు. ఆ పాఠశాలకు స్టార్ రేటింగ్ కూడా ఇస్తామని, ఆ స్టార్ రేటింగ్ బట్టి పాఠశాల భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి సోషల్ ఆడిట్ దోహదం చేస్తుందన్నారు. అనంతరం కడలిలో పీఎంశ్రీ పాఠశాలగా గుర్తింపు పొందిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ నిధుల ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. సిబ్బందికి ఈపనులపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో-2 టీఎస్కేడీ ప్రసాదరావు, వడ్లమూడి ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఎస్ శర్మ ఉన్నారు.

ఓఎన్జీసీ అధికారులు స్పందించే వరకు ఉద్యమం


ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ వద్ద 4వరోజు రిలే నిరసన దీక్షలు

అల్లవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఓడలరేవు గ్రామ దత్తత, అభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి ఓఎన్జీసీ అధికారులు స్పందించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని కూటమి నాయకులు హెచ్చరించారు. 30 ఏళ్లుగా చమురు ఉత్పత్తులు తరలిస్తూ ఓడలరేవు గ్రామాన్ని పట్టించుకోవడం లేదని ఆందోళనకారులు ఆరోపించారు. ఓడలరేవు గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని, స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఓడలరేవు గ్రామాన్ని సముద్ర తీర కోత నుంచి రక్షణ చర్యలు చేపట్టాలని, ఓడలరేవును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న డిమాండ్లతో ఆందోళన కొనసాగిస్తున్నారు. ఓడలరేవు గ్రామస్తుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకుంటే ఓఎన్జీసీపై ఆందోళనను ఉధృతం చేస్తామని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు అన్నారు. కొల్లు విష్ణుమూర్తి, కొప్పాడి వెంకటరామకృష్ణారావు, నాతి లెనిన్‌బాబు, పినపోతు రామకృష్ణ, పెచ్చెట్టి రామకృష్ణ, పోలమూరి రెడ్డి, పెమ్మాడి ఈశ్వరరావు, గుండుమేను శ్రీనివాస్, పినపోతు సూర్యప్రకాష్, రేకాడి శేషగిరి, జనసేన నాయకులు గుర్రం కృష్ణ, నల్లా రాము తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

అమ్మవార్లకు కుంకుమ పూజలు, సేవలు



అంతర్వేది, మార్చి 6(ఆంధ్రజ్యోతి): కేశవదాసుపాలెం చినకొల్లేరులో శ్రీపెద్దింట్లమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమ పూజలు జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో విందు భోజనాలు చేశారు. అలాగే మోరి మహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు కుంకుమ పూజలు జరిపించి గ్రామంలో సేవ నిర్వహించారు. వీవీమెరక గాంధీనగర్‌లో ఆరవ సేవా పూజా కార్యక్రమాన్ని బాణసంచా కాల్పుల నడుమ, బుట్టబొమ్మలు, శక్తివేషాలతో వైభవంగా జరిపించారు. ఈనెల9నుంచి 15వరకు జరిగే అమ్మవారి తీర్థ మహోత్సవాలకు ఆలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

హెవీ డ్రైవింగ్ స్కూల్ పదో బ్యాచ్ శిక్షణ ప్రారంభం

అమలాపురం రూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అమలాపురం ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో నిర్వహిస్తున్న హెవీ డ్రైవింగ్ స్కూలు శిక్షణ పదో బ్యాచ్‌ను గురువారం జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు ప్రారంభించారు. 32రోజుల పాటు హెవీ డ్రైవింగ్‌పై శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. ఆధునిక సమాజంలో డ్రైవింగ్ ఆవశ్యకతను ఆయన వివరిస్తూ శిక్షణ కోసం ఆర్టీసీని ఎంచుకున్న వారిని అభినందించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్‌లో మెలకువలు నేర్చుకోవడంతో పాటు నైపుణ్యత పెంచుకోవాలని సూచించారు. డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు మెయింటినెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి తెలిపారు. త్వరలో 11వ బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎండీ రజాక్, డ్రైవింగ్ ఇనస్ట్రక్టర్ సెల్ 7382909588నుం సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రతిమాకుమారి, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ జీఆర్ఎల్ దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రంలో మౌలిక వసతులపై ఆరా



మామిడికుదురు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మామిడికుదురులోని బోయి భీమన్న మానవ వనరుల కేంద్రంలో గెయిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని చీఫ్ ప్లానింగ్ అధికారి పి.వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. శిక్షణా కేంద్రంలో అందుబాటులో వనరులు, శిక్షణ తరగతులు, వసతులపై ఆరా తీశారు. శిక్షణ కేంద్రంలో ఈఏడాది 5వ బ్యాచ్‌కు శిక్షణ ఇస్తున్నామని గెయిల్ సీనియర్ మేనేజర్ ప్రభాకర్ తెలిపారు. రెండు బ్రాంచిలకు 140మంది ఇక్కడ శిక్షణ పొందుతున్నారని, మార్చి నెలాఖరు నాటికి ఈశిక్షణ పూర్తవుతుందని, మిగిలిన మూడు బ్యాచ్‌లకు ఏప్రిల్ నాటికి శిక్షణ పూర్తవుతుందన్నారు. కాల్ సెంటర్, ఎలక్ట్రికల్ వెల్డింగ్, ఆటోకేడ్‌పై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ంవో ఎం.దుర్గారావుదొర, స్కిల్ డెవలెప్‌మెంట్ అధికారి హరిశేషు పాల్గొన్నారు.

చిరతపూడి ప్రధాన రహదారికి మోక్షం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అంబాజీపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): చిరతపూడి ప్రధాన రహదారికి మోక్షం లభించింది. 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ప్రధాన రహదారికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గోతులమయంగా చిరతపూడి ప్రధాన రహదారి అని 'ఆంధ్రజ్యోతి'లో పలు సార్లు కథనాలు ప్రచురితం అయ్యాయి. దీంతో స్పందించిన పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులు రూ.కోటి మంజూరు చేయించారు. దీంతో చిరతపూడి- అవిడి ప్రధాన రహదారి 1.2 కిలోమీటర్లు సీసీ రోడ్డును నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. ఈరహదారిని పంచాయతీ రాజ్ డీఈఈ వి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఏఈ సీహెచ్ రవి పరిశీలించారు. ఈరహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని డీఈఈ చంద్రశేఖర్ తెలిపారు.

సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

అంబాజీపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను తెలుసుకుని పంటల సాగుపై అవగాహన కలిగిన వారిని సొసైటీలకు చైర్మన్‌గా ఎన్నిక కావాల్సి ఉందని, ప్రభుత్వం నామినేటెడ్ పదవులను కేటాయించి ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యుడు, బీకేఎస్ నాయకుడు ముత్యాల జమీలు అన్నారు. అంబాజీపేట సొసైటీ కార్యాలయంలో పర్సన్ ఇన్‌చార్జ్ ఐ.శ్రీనివాస్ అధ్యక్షతన సొసైటీ మహాజన సభ గురువారం జరిగింది. ఈసందర్భంగా జమీలు మాట్లాడుతూ సొసైటీల పట్ల ఎటువంటి అనుభవం లేని వారికి ప్రభుత్వం పదవులు కేటాయిస్తుందన్నారు. ఈవ్యవస్థ ద్వారా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం సొసైటీ బడ్జెట్‌ను సీఈవో కుంపట్ల అయ్యప్పనాయుడు సభలో ప్రవేశపెట్టారు. సొసైటీ ద్వారా రూ.20కోట్ల మేర వ్యాపారాలు సాగిస్తున్నామని, వాటి ద్వారా 2025-26లో రూ.37.32లక్షలు నికర ఆదాయం లభించిందన్నారు. సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి, నాయకులు అరిగెల సూరిబాబు, నిమ్మకాయల రెడ్డినాయుడు, రవణం రాము, మట్టపర్తి వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కుటుంబానికి జడ్పీ చైర్మన్ పరామర్శ

కాట్రేనికోన, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఎంపీపీ పాలెపు లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు నేల కిశోర్‌కుమార్, పందిరి శ్రీహరి, కుడుపూడి శంకరరావు, సర్పంచ్ గంటి వెంకటసుధాకర్, సంసాని నాగేశ్వరరావు, మోకా నాగచంద్రరత్నం, సానబోయిన నాగేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, జగడం బాలయ్య, బొమ్మిడి శ్రీను, నీలం బాలయోగి, నల్లా నరసింహమూర్తి పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్‌కు సన్మానం

కాట్రేనికోన, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు గురువారం మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు గంటి వెంకటసుధాకర్ స్వగృహంలో సమావేశమయ్యారు. వైసీపీ నాయకులు చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు నేల కిశోర్‌కుమార్, పందిరి శ్రీహరి, కుడుపూడి శంకరరావు, వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, సంసాని నాగేశ్వరరావు, నల్లా నరసింహమూర్తి, జగడం బాలయ్య, మోకా చంద్రనాగరత్నం, కముజు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు



జిల్లా పోలీసు కార్యాలయంలో విద్యార్థినులకు నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో ఎస్పీ కృష్ణారావు

అమలాపురం టౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విద్యార్థినులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కార్యాలయం, పోలీసుల విధులపై ఎస్పీ వివరించారు. విద్యార్థినులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. మహిళా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోలీసు కార్యాలయంలోని ఆయుధాల గురించి తెలియచేశారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐ శ్రీనివాస్, పట్టణ ఎస్ఐ కిశోర్‌బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు ముమ్మిడివరంలో వైద్య శిబిరం

ముమ్మిడివరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష బసవ తారకం కేన్సర్ ఆసుపత్రివారిచే శుక్రవారం ముమ్మిడివరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా తెలిపారు. జిల్లాలో గల గ్రహణమొర్రి, గ్రహణశూల చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని చిన్నారులంతా ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య నిర్ధారణ పరీక్షలు, వైద్య పరీక్షల్లో ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ చేస్తామన్నారు. వైద్య శిబిరానికి హాజరయ్యే చిన్నారులకు రవాణా భత్యం చెల్లిస్తామన్నారు. ఇతర సమాచారం కోసం జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ ఎం.వీరవెంకటసత్యనారాయణ, సెల్ 9963654283ని సంప్రదించాలని ఆయన సూచించారు.

రేపు జాతీయ లోక్ అదాలత్: జడ్జి నరేష్



అమలాపురంటౌన్, మార్చి6(ఆంధ్రజ్యోతి): మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో అమలాపురం కోర్టు ప్రాంగణంలో ఈనెల8న నేషనల్ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్టు రెండో అదనపు జిల్లా జడ్జి వి.నరేష్ తెలిపారు. వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను నేషనల్ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. 8వ తేదీ ఉదయం 10.30గంటల నుంచి నేషనల్ లోక్‌అదాలత్ ప్రారంభమవుతుందన్నారు. న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు, రెవెన్యూ అధికారులు పాల్గొని ఎక్కువ కేసులు పరిష్కరించుటకు సహకరించాలని నరేష్ కోరారు.

వరి తెగులుపై అవగాహన

అంతర్వేది, మార్చి 6(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామంలో వరి పొలాలకు తెగులు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో రైతులకు వ్యవసాయాధికారి పీవీ నరసింహారావు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశమై పంట పొలాల్లో ఎలుకల నివారణ, దాళ్వా సాగులో వచ్చే తెగుళ్లపై అవగాహన కల్పించారు. పొలాల్లో వరిపంటపై అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగు తెగుళ్లను గుర్తించి నివారణకు ట్రైసైక్లోజోల్ అనే పొడి మందును ఎకరాకు 120 గ్రాముల చొప్పున 200లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగు నివారణకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

ఐ.పోలవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మాల మహానాడు నాయకుడు కాశి మోహన్‌బాబును గురువారం మాల మహానాడు నాయకులు, ఉద్యోగులు కలిసి రూ.90వేలు అందించారు. డిల్లీ నారాయణ, రేవు శ్రీను, వడ్డి గౌతమ్, మట్టా గగనవీరుడు, నాగాబత్తుల రామకృష్ణ, సాధనాల బాబూరావు, నల్లా రాజు, కాశి పరివాజ్‌కుమార్, తాళ్ళూరి ప్రసాద్ పాల్గొన్నారు.

వర్క్ ఫ్రం హోమ్ సర్వేను వేగవంతంగా నిర్వహించాలి

మామిడికుదురు, మార్చి6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర్క్‌ఫ్రం హోమ్ సర్వేను వేగవంతంగా నిర్వహించాలని అమలాపురం ఆర్డీవో కె.మాధవి సూచించారు. గురువారం ఆర్డీవో మామిడికుదురులో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కర్ని కలిసి వారివారి స్థితిగతులపై సర్వే చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పీవీఆర్కే రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేను పరిశీలించిన ప్రత్యేకాధికారి

అయినవిల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సిరిపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే పనులను ప్రత్యేకాధికారి ఎంవీ రంగప్రసాద్ గురువారం పరిశీలించారు. రైతులకు రీసర్వే ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సర్వేను సకాలంలో పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలో వివరించారు. తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణ, డీఐ ప్రభాకర్, మండల సర్వేయర్ ఉమాదేవి, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అమలాపురం టౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కోనసీమ మహిళామండలి, మహిళా వాకర్స్‌హెల్త్ క్లబ్, సంస్కార భారతి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రీకోనసీమ మహిళా మండలి భవనంలో నిర్వహించారు. మహిళల కోసం పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పూర్వ అధ్యక్షురాలు పోలిశెట్టి అనంతలక్ష్మీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.సరస్వతి, బి.పద్మావతి, వేదనభట్లస ఆయిలక్ష్మి, ఎస్.లక్ష్మి, ఎస్.పద్మావతి, బీహెచ్ పద్మావతి, వై.అనంతలక్ష్మి, వై.రామతులసి, జి.లక్ష్మి, పి.లలిత, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆలయాల రికార్డుల స్వాధీన ప్రక్రియ ప్రారంభం

యానాం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): యానాం శ్రీవేంకటేశ్వర ఆలయ సముదయానికి సంబంధించి పుదుచ్చేరి హెచ్‌ఆర్ఐ ఆధీనంలోని వివిధ ఆలయాల రికార్డులను పూర్వ కమిటీ ప్రతినిధుల నుంచి స్వాధీన ప్రక్రియ ప్రారంభమైంది. కమిటీ కాలపరిమితి ముగిసిన సంవత్సరాలు గడుస్తున్నా నూతన కమిటీ నియమించకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారులను ప్రభుత్వం నియమించింది. అయితే ఆలయ కార్యనిర్వహణ అధికారులు ఇప్పటివరకు పూర్వ కమిటీ నుంచి రికార్డులు, బంగారు ఆభరణాలు తీసుకునేందుకు ముందుకు రాలేదు. అయితే కమిటీపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నా తీసుకునేందుకు అధికారులు ముందుకురావడం లేదని కమిటీ ప్రతినిధులు పత్రికా ముఖంగా పలుమార్లు ప్రకటించారు.

రికార్డులు, ఆభరణాలు కార్యనిర్వహణ అధికారి తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించడంతో అధికారుల సమక్షంలో తీసుకునే ప్రక్రియను గురువారం చేపట్టారు. పూర్వ కమిటీ ప్రతినిధులు కాపగంటి ఉమశంకర్, కాదా వెంకటేశ్వరరావు తదితరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రక్రియను ప్రారంభించడంపై కమిటీ ప్రతినిధులు కార్యనిర్వహణాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు రాతపూర్వంగా లేఖ ఇవ్వడంతో ప్రక్రియ ప్రారంభమైంది. రికార్డులను తీసుకున్న అనంతరం ఆలయాలకు సంబంధించిన బంగారు, వెండి ఆభరణాలను అందజేయనున్నారు. ఈప్రక్రియ కొద్ది రోజులు సాగనుంది. కార్యక్రమంలో యానాం డీఏటీ డీడీ వినకోటి ఉషారాణి, వివిధ శాఖలకు చెందిన సూపరింటెండెంట్లు సాదానాల బాబు, అద్దంకి మల్లికార్జునరావు, కొత్త సూర్యనారయణమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు జరుపుతున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.1.71 లక్షలు

ఆత్రేయపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.1,7,359 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

ఘనంగా లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణం


కల్యాణం జరుపుతున్న వేద పండితులు

ఆత్రేయపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం ఖండవిల్లి సూర్యనారాయణాచార్యు లు బ్రహ్మత్వంలో వేద పండితులు, అర్చ కులు స్వామివారికి నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం తదితర కార్యక్రమలను జరిపి స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్తలు పాతపాటి వెంకట సత్యనారాయణరాజు, రాజ్యలక్ష్మీ దంపతులు పలు పూజల్లో పాల్గొన్నారు. గోవింద దీక్షదారులు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య వాహన సేవలో స్వామి వారు విహరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలయ మేనేజర్ వినయ్ కుమార్‌రాజు వాటి ఏర్పాట్లు పర్యవేక్షించారు.


రావులపాలెంలో స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రావులపాలెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, అష్టోత్తర సహస్రనామ పూజలు, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు తిరుచ్చి వాహనసేవ నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గోవిందమాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వీటి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

10 నుంచి కోదండరాముడి ఉత్సవాలు

మండపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండపేట మండలం ఏడిద సీతానగరంలో ఉన్న కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే మంగళవారం నుంచి అధ్యయన ఉత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈనెల 8న స్వామివారి రథోత్సవం, 9న స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, హోమాలు జరుగుతాయన్నారు. 10న శ్రీమద్రామాయణ పారాయణ, సుందరకాండ పారాయణ, స్వామివారి కల్యాణం, 11న శ్రీమద్రామాయణ పారాయణ, లక్ష కుంకుమార్చన జరుగుతుందన్నారు. 12న వాసుదేవ హోమం, లక్ష పుష్పార్చన సదస్యం, 13న సుదర్శన హోమం, బంగారు పూలతో స్వామివారికి పుష్పార్చన జరుగుతాయన్నారు. 14న స్వామివారికి 108 కలశాలతో అభిషేకం, సామ్రాజ్య పట్టాభిషేకం, సువర్ణ కిరీటధారణ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.


కోదండరామస్వామివారు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కపిలేశ్వరపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అంగరలోని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠను గురువారం ఘనంగా జరిపారు. పెద్దాపురానికి చెందిన కామాక్షి దేవాలయ అర్చకుడు తాళాభక్తుల వీరభద్రాచార్యులు శిష్యులు రామచంద్రపురానికి చెందిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అర్చకులు అత్తిలి రామకృష్ణ గణపతిపూజ, పుణ్యాహ వచనం తదితర పూజలను నిర్వహించారు. అనంతరం గొల్లి వెంకటాచార్యులు, నారాయణమ్మ దంపతులతో మహా గణపతి, వీరబ్రహ్మేంద్రస్వామి సమేత గోవిందమాంబ, సిద్దయ్యస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


అంగరలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుపుతున్న దృశ్యం

రాయవరంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ

రాయవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): రాయవరం క్రీస్తు సంఘం, లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం 30 మంది వృద్ధులకు, వితంతువులను నిత్యావసరాలు, వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల, మండపల్లి కొండలరావు, పాస్టర్ టి.నతానియల్ పాల్గొని పేదలకు నిత్యావసరాలు అందించారు. అనంతరం డోర్కా టైలరింగ్ కేంద్రం ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన 12 మందికి సర్టిఫికెట్లు అందించారు. చంద్రమళ్ల వినిలకు 10వేల ఆర్థిక సాయం, తొస్సిపూడి గ్రామానికి చెందిన వైరాల సత్యకు 5వేలు, ఉప్పు వెంకాయమ్మకు 5వేలు ఆర్థికసాయంతోపాటు నిత్యావసరాలు పంపిణీ చేశారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన వారికి త్వరలో కుట్టుమిషన్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టైలరింగ్ టీచర్ ఎం.వరలక్ష్మి, శ్రీమంతుల మనీష్, చంద్రమళ్ల రాము, మహిళలు, క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భూముల రీసర్వేను పరిశీలించిన ప్రత్యేకాధికారి

అయినవిల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సిరిపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే పనులను ప్రత్యేకాధికారి ఎంవీ రంగప్రసాద్ గురువారం పరిశీలించారు. రైతులకు రీసర్వే ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సర్వేను సకాలంలో పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలో వివరించారు. తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణ, డీఐ ప్రభాకర్, మండల సర్వేయర్ ఉమాదేవి, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

మండపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండపేట మండలం ఏడిదలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం విద్యుత్‌శాఖ ఈఈ రత్నాలరావు చెప్పారు. విద్యుత్ లైన్ల నిర్వహణలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే 'పది'లో పట్టు

• ఈనెల 17 నుంచి 31 వరకు పదో తరగతి పరీక్షలు • హాజరుకానున్న 19వేల 217 మంది విద్యార్థులు

రాయవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఈనెల 17 నుంచి 31 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 19,217 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల సమయం సమీపిస్తున్నకొద్దీ విద్యార్థులు తీవ్ర ఆందోళన, ఒత్తిడికి గురవుతుంటారు. పరీక్షల సమయంలో కష్టపడి చదివినప్పటికీ టెన్షన్‌కు గురికావడం ద్వారా మార్కులు తగ్గిపోవడంతో పాటు అనుకున్న లక్ష్యాన్ని సాధించకపోవడంతో నిరాశకు గురవుతుంటారు. విద్యార్థులకు చదువుతోపాటు నిద్ర, ఆరోగ్యం, ఆహారం అవసరమని పలువురు నిపుణలంటున్నారు.

ఒత్తిడిని జయించండి ఇలా: నిద్రాహారాలు మాని నిరంతరం చదవడం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తలెత్తుతాయి. ఏకాగ్రతతో చదవడంతో పాటు జవాబులను రాసేటప్పుడు ఒత్తిడికి గురై మరిచిపోయే అవకాశం ఉంటుంది. ఏకధాటిగా చదవకుండా కొద్దిసేపు విరామం ఇస్తే జవాబులు గుర్తుంటాయి. టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండటం ఎంతో ముఖ్యమని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

సాత్వికాహారమే మేలు: పరీక్షల సమయంలో అతిగా తినడం, అసలు తినకపోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. త్వరగా జీర్ణమయ్యే సాత్వికాహారం తీసుకోవడంతో పాటు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడంతో పాటు గ్లూకోజ్, బార్లీ, మజ్జిగ , కొబ్బరి నీళ్ల తీసుకోవడం ద్వారా శరీరానికి అధిక శక్తినిస్తుందని సూచిస్తున్నారు. కూల్ డ్రింక్స్ జోలికి పోవడం మంచిది కాదన్నారు.

యోగా, ధ్యానం తప్పనిసరి: ప్రతిరోజూ నిద్రలేచిన వెంటనే ముఖం కడుక్కుని వ్యాయామం చేస్తే ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. యోగా చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారంటున్నారు. విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు కనీసం అరగంటసేపు ఉదయం యోగా, ధ్యానం చేయాలని వారంటున్నారు.


ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న టెన్త్ విద్యార్థులు (ఫైల్‌ఫొటో)



కపిలేశ్వరపురం మండలం అంగరలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో తాతారావు. పక్క చిత్రంలో కె.గంగవరంలో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీవైఈవో రామలక్ష్మణమూర్తి

పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈవో

కపిలేశ్వరపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఈనెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని అంగర, కపిలేశ్వరపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఎంఈవో కె.తాతారావు గురువారం పరిశీలించారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 375 మంది విద్యార్థులు, 3 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 95 మంది విద్యార్థులు మొత్తం 470 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వీరిలో వల్లూరు, కాలేరు, నల్లూరు, అంగర, టేకి హైస్కూల్ విద్యార్థులతోపాటు 3 ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులు మొత్తం 315 మంది విద్యార్థులు అంగర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ, బీ సెంటర్లలో పరీక్షలు రాస్తారన్నారు. మాచర ఉన్నత పాఠశాలల విద్యార్థులు 133 మంది కపిలేశ్వరపురంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరవుతారన్నారు. వాకతిప్ప జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 22 మంది మాత్రం కె.గంగవరం మండలం పామర్రులో నిర్వహించే పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈవో తెలిపారు. పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంఈవో ఏ.నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

కె.గంగవరం(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోనాలని డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి అన్నారు. గురువారం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చునని చెప్పారు.

విద్యార్థి దశలో టెన్త్ కీలకం: విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని పామర్రు ఎస్ఐ ఎస్.కె. జానీ బాషా అన్నారు. గురువారం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆయన మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. ద్రాక్షారామలోని భీమేశ్వర దంత వైద్యశాల వైద్యుడు క్రాంతి కుమార్ సమకూర్చిన పరీక్షా సామగ్రిని విద్యార్థులకు ఎస్ఐ అందించారు. కార్యక్రమంలో డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తి, ఎంఈవో ఏ.నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చింతలూరు మండల పరిషత్ స్కూల్‌కు అందించిన మైక్‌సెట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

ఆలమూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం చింతలూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాత అందించిన మైక్‌సెట్‌ను గురువారం ఆలమూరు ఎంఈవో భమిడిపాటి అప్పాజీ ప్రారంభించారు. ఇటీవల చింతలూరు ఎంపీపీ స్కూల్‌కు గ్రామానికి చెందిన పలువురు దాతలు విద్యార్థులకు ఉపకరించే విధంగా పలు వస్తువులను బహూకరిస్తున్నారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు గిడుతూరి మల్లేశ్వరరావు మైక్‌సెట్‌ను బహూకరించారు. విద్యార్థులు ప్రార్థన సమయంలో అనేక స్కూల్‌లో జరిగే వివిధ కార్యక్రమాలకు ఉపకరించేలా దీన్ని బహూకరించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు ఉడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్ తెలిపారు. దాత అందించిన మైక్‌సెట్‌ను ఎంఈవో అప్పాజీ ప్రారంభించారు. దాత మల్లేశ్వరరావును పలువురు అభినందించారు.


గంగవరంలో దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ క్రాంతికుమార్

దంత సంరక్షణపై అవగాహన ఉండాలి

కె.గంగవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): దంత సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భీమేశ్వర దంత వైద్యశాల వైద్యుడు బి.క్రాంతికుమార్ అన్నారు. జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన గురువారం గంగవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి. వెంకటేశ్వరరావు, కె.రమేష్, కేవీ శ్రీనివాస్, పీవీ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

రావులపాలెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఈతకోట బేథని విద్యా సంస్థల్లో ఉన్న లిథియా ఫార్మసీ కళాశాలలో సెక్రటరీ గొల్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో క్లినికల్ రీసెర్చ్ డేటా మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రీన్ ఆక్సీ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు, సీఈవో సతీష్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన నిర్వహించారు.

చెత్త నుంచి సంపద ఉత్పత్తిపై శిక్షణ


దంగేరులోని సంపద ఉత్పత్తి కేంద్రం వద్ద కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది

కె.గంగవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త సేకరణ చేసి సంపద ఉత్పత్తి కేంద్రాలకు తరలించి సంపద సృష్టించేందుకు ప్రతి గ్రామ కార్యదర్శి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, గ్రీన్ అంబాసిడర్స్ కృషి చేయాలని ఈవోపీఆర్‌డి గౌరీ కుమారి, డీపీఆర్‌సి కోఆర్డినేటర్ లావణ్య అన్నారు. గురువారం దంగేరులోని చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం వద్ద సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. దీనికి సర్పంచ్ కొప్పిశెట్టి వెంకట రమణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి సత్యనారాయణ దంగేరు గ్రామంలో చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ద్వారా సాధించిన ప్రగతిని తెలిపారు. తమ కేంద్రంలో వర్మీకంపోస్టు ఎరువులు, వానపాములు వంటివి విక్రయిస్తున్నట్లు చెప్పారు. తడిపొడి చెత్త సేకరణలో తీసుకుంటున్న జాగ్రత్తలు తెలిపారు. గ్రామంలో తడిపొడి చెత్త వేరుచేసే విధానంపై గ్రామంలోని గృహిణులకు అవగాహన కలిగించడానికి ర్యాలీ చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ రావిపాటి వెంకట గణేష్ చౌదరి, కూటమి నాయకులు ఎం.పుణ్యమూర్తి, దంగేటి నాగేశ్వరరావు, నల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

కె.గంగవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.విజయ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కె.గంగవరం ఎస్సీ కమ్యూనిటీ హాలులో మహిళా సదస్సు జరగ్గా, దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు వి.శాంతి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా సంయుక్త కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, మల్లిడి రఘుపతి, పి.పుష్ప తదితరులు పాల్గొన్నారు.


సర్వీస్ ప్రొవైడర్‌ల శిక్షణలో పాల్గొన్న కమిషనర్ రంగారావు

సర్వీసు ప్రొవైడర్లు ఉత్తమ సేవలందించాలి

మండపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మెప్మా ద్వారా శిక్షణ పొందిన సర్వీసు ప్రొవైడర్‌లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండపేట మున్సిపల్ కమీషనర్ టీవీ రంగారావు పిలుపునిచ్చారు. మండపేటలో గురువారం మెప్మా, లైఫ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మెప్మా సీసీఎం పి.సుజాత, సీవో మహాలక్ష్మి, సెంటర్ ఇన్‌చార్జి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

చిరతపూడి ప్రధాన రహదారికి మోక్షం

అంబాజీపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): చిరతపూడి ప్రధాన రహదారికి మోక్షం లభించింది. 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ప్రధాన రహదారికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గోతులమయంగా చిరతపూడి ప్రధాన రహదారి అని 'ఆంధ్రజ్యోతి'లో పలు సార్లు కథనాలు ప్రచురితం అయ్యాయి. దీంతో స్పందించిన పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులు రూ.కోటి మంజూరు చేయించారు. దీంతో చిరతపూడి- అవిడి ప్రధాన రహదారి 1.2 కిలోమీటర్లు సీసీ రోడ్డును నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. ఈరహదారిని పంచాయతీ రాజ్ డీఈఈ వి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఏఈ సీహెచ్ రవి పరిశీలించారు. ఈరహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని డీఈఈ చంద్రశేఖర్ తెలిపారు.



బాబోయ్ ఎండలు

మార్చి ప్రారంభంలోనే సూర్యుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. గురువారం మండపేటలో భానుడి ప్రతాపాన్ని తట్టుకోలేక ఇలా వెళ్లడం కనిపించింది.

(మండపేట, ఆంధ్రజ్యోతి)

ఇబ్బందులకు గురిచేస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి

కపిలేశ్వరపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అంగర ఎస్ఐ రవి కుమార్ విద్యార్థినులకు సూచించారు. గురువారం అంగర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన పోలీస్‌స్టేషన్, పోలీస్ విధులపై అవగాహన కల్పించారు. వైర్‌లైస్ సెట్‌లో విద్యార్థినులతో మాట్లాడించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆర్.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

23న గోదావరి బాలల కథలు పుస్తకావిష్కరణ

ఆలమూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులతో రచించిన కథలతో ముద్రించిన గోదావరి బాలల కథలు పుస్తకావిష్కరణ 23న రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్లు ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, కవి అంగర గోపాలకృష్ణ తెలిపారు. ఆలమూరులో ఆయన మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరులో రాజమహేంద్రవరంలో బాలల కథా రచన పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో 200 మంది బాలలు కథలను అందించారని వీటిలో 80 మేలైన వాటిని ఎంపిక చేసి పుస్తకరూపంలో ప్రచురించినట్లు తెలిపారు. గోదావరి బాలల కథలు పుస్తకాన్ని 23న రాజమహేంద్రవరం ఎస్‌కెవీటీ కాలేజీ ఆవరణలో ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పుస్తకంలో ప్రచురించిన కథలను రచయితలైన చిన్నారులకు ప్రశంసాపత్రం, బహుమతులతో సత్కరిస్తామని చెప్పారు. కథ పోటీల్లో పాల్గొనే చిన్నారులు పుస్తకావిష్కరణకు హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యార్థి దశ నుంచే ఆత్మరక్షణపై దృష్టిపెట్టాలి

కొత్తపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే విద్యార్థినులు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర సూచించారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని మహిళల ఆత్మరక్షణపై భాష్యం స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు విద్యతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలన్నారు. దీనిలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు, ఎస్.రమాజ్యోతి, జి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.